## విద్యార్థులకు కిట్లు పంపిణీ

**విశాలాంధ్ర-సోంపేట/కంచిలి :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలైన సౌకర్యాలు కల్పించి మంచి ప్రోత్సాహం ఇస్తుందని విద్యార్థులు దాన్ని సద్వినియోగం చేసుకుని మంచి చదువులతో ఉత్తమంగా ఎదగాలని టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు పేర్కొన్నారు. కంచిలి మండలం బూరగాం, తలతంపర గ్రామాల్లో గురువారం టీడీపీ నేతలతో కలిసి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, పైల రామారావు, పూర్ణ, ఫణీంద్ర, నీలాంబర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి - ప్రాణ దాతలు కండి

### జాయింట్ కలెక్టర్ బి. నవీన్

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల:** స్వయముగా రక్త దానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచిన జాయింట్ కలెక్టర్ బి.నవీన్. గురువారం స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, ఎచ్చెర్ల లో కన్వీనర్ ఎల్. సుధాకర రావు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ద్వార నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరములు దాటిన వారందరూ రక్త దానానికి ముందుకు రావాలని ఆయన అన్నారు. జిల్లాలో త్వరలో పెద్ద ఎత్తున రక్త దాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు మాట్లాడుతూ రక్త నిధిలో పూర్తిగా రక్తం లేదని ఇటువంటి సమయంలో ఈ సంస్థలో 75 మంది రక్త దానానికి ముందుకు రావడం ఎంతో గర్వించ దగ్గ విషయం అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి జాయింట్ కలెక్టర్ పూల మాలలతో నివాలులర్పించారు. కళాశాల ప్రాంగణం నందు గల స్వామి వివేకనంద విగ్రహనికి ఆయన వర్థంతి సందర్భంగా పూల మాలతో నివాళు లు అర్పించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యామ్ కుమార్, ఎంపిడిఓ రామ్మోహన్, ఎచ్చెర్ల, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్, ట్రైనింగ్ ఆఫీసర్లు కామేశ్వర రావు, విద్యాసాగర్, రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ జి. దినేశ్, సుజాత, జి. రమణ తది తరులు పాల్గొన్నారు. రక్త దానం చేసిన రక్త దాతలకు రెడ్ క్రాస్ తరుపున ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందించారు.

## గురుకుల విద్యార్థులకు కడుపు నొప్పితో అస్వస్థత

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల :** దుప్పలవలసలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలలోని పలువురు విద్యార్థులు కడుపు నొప్పితో అస్వస్థతకు గురయ్యారు. ఈ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 600 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలకు సరైన ప్రహరీ లేకపోవడంతో కొంతమంది విద్యార్థులు బయటకు వెళ్లి ఫాస్ట్‌ఫుడ్ తీసుకోవడంతో రెండు రోజులుగా పలువురు విద్యార్థులు కడుపునొప్పితో బాధపడుతున్నారు. కడుపు నొప్పితో ఐదు గురు విద్యార్థులు ఇబ్బందిపడుతున్నట్టు పాఠశాల సిబ్బంది వైద్యులకు సమాచారం అందించారు. శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించి ఈ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైన మందులను ఇచ్చి తిరిగి పాఠశాలకు పంపించారు. గురవారం కూడా మరో ఐదుగురు విద్యార్థులకు కడుపు నొప్పి అంటూ ఇబ్బందిపడడంతో వీరిలో ముగ్గుర్ని ఆసుపత్రికి పంపించి పరీక్షలు నిర్వహించారు. ఇద్దరు విద్యార్థులకు మాత్రం పాఠశాలలోనే చికిత్స అందించారు. కడుపునొప్పి గురైన విద్యార్థులు పాఠశాలలోనే క్షేమంగానే ఉన్నారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బోర బుచ్చిరాజు తెలిపారు. నాలుగు రోజులక్రితం ముగ్గురు విద్యార్థులు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో సర్వజనాసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించగా అపెండిసైటిస్ గుర్తించి వైద్యులు సర్జరీ చేసిన అనంతరం ఆ విద్యార్థులను ఇంటికి పంపించామని ప్రిన్సిపాల్ చెప్పారు. కాగా, డీఎంహెచ్వో బొడ్డేపల్లి మీనాక్షి, పొన్నాడ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు శేషగిరిరావు, సౌమ్యశ్రీ గురువారం పాఠశాలను సందర్శించారు. వసతి గృహాన్ని, గురుకుల పరిసరాలను పరిశీలించి ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవల్సిన జా గ్రత్తలపై అవగాహన కల్పించారు. పీల్డ్ ఆఫీసర్ జగన్నాథం, సూపరింటెండెంట్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే రవికుమార్

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** గ్రామాలలో మౌలిక వసతులతో కూడిన అభివృద్ధి లక్ష్యంగా అంతా కలిసి కట్టుక పని చేయాలని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ అధికారులతో గ్రామాల అభి వృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గ్రామాల అభివృద్ధికి నాయకు లతో పాటు అధికారులు సమన్వ యం ఏర్పరచుకొని కలిసి పని చేయా లని కోరారు. అలాగే మౌలిక వసతు లు మెరుగు కోసం తగు నివేదికలు సిద్ధం చేయాలని వివరించారు. గ్రా మాల అభివృద్ధికి ఎప్పటికప్పుడు ప్రణాళికలు తయారు చేయాల న్నారు. అవసరమైన నిధులు సమ కూర్చుకోవడంలో అధికారుల నివేదిక అవసరం అన్నారు. ఇంటింటికి తాగు నీరు అందించడంతోపాటు డ్రైనేజీ వ్యవస్థ మెరుగువరచడం పారిశుధ్య పనులు నిరంతరం నిర్వ హించటం ఒంటి కార్యక్రమాలు నిరంతరం పరి వేక్షణ చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన పనుల పురో గతిపై దృష్టి సారించాలని వివరిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సనపల డిల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఆదిత్యుని దర్శించుకున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత, అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని శ్రీకాకుళం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కుటుంబ సమేతంగా దేవాలయానికి విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు పలికి, శ్రీ స్వామి వారి జ్ఞాపికను, తీర్థ ప్రసాదాలను కలెక్టర్‌కు అందజేశారు.

## ప్రభుత్వ స్థలంలో 'ఆక్రమణ'ను తొలగించిన రెవెన్యూ అధికారులు

### 'విశాలాంధ్ర'కు స్పందించిన రెవెన్యూ యంత్రాంగం

**విశాలాంధ్ర-నరసన్నపేట:** మండలంలో పారశిల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేసిన షెడ్‌ను రెవెన్యూ అధికారులు గురువారం జెసిబితో తొలగించారు. గత మే నెల 26వ తేదీన విశాలాంధ్ర దినపత్రికలో 'ప్రభుత్వ స్థలం ఆక్రమణ... పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం' అనే శీర్షికతో వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఆనుకొని వున్న మురికిగుంటను మట్టి వేసి, కప్పి షెడ్డును గ్రామానికి చెందిన మేడి కృష్ణారావు నిర్మాణం చేయటం జరిగింది. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు గురువారం ఆర్.ఐ, నవీన్ ఆధ్వర్యంలో మండలంలో విఆర్వోలు సంఘటనా స్థలానికి వెళ్ళి, జెసిబితో రేకుల షెడ్‌ను తొలగించి, వర్షపు నీరుకు, మురికినీరుకు ఆటంకం లేకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్వో, పద్మలీల తదితరులు పాల్గొన్నారు.

## పేద రోగులకు పౌష్టికాహార పంపిణీ

**విశాలాంధ్ర-పొందూరు:** మానవసేవయే మాధవసేవగా భావించి అణగారిన నిరుపేద రోగులను ఆదుకోవాలన్న దృక్పథంతో మండలం లోలుగు ఉపహార్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ రంజిత్ కుమార్ పాణి దాతృత్వ హృదయాలతో దీర్ఘకాలిక రోగులకు మూడు నెలలకు సరిపడే ఇంటి భత్యాన్ని కల్పించారు. గ్రామంలో అటువంటి నిరుపేద రోగులను గుర్తించి ఏడుగురకు ఒక్కొక్కరికి ఒక రైస్ బ్యాగ్ తో పాటు పప్పులు, ఆయిల్, రాగి పిండి వంటి పౌష్టికాహారాన్ని పొందూరు సిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ మెట్ట సుజాత చేతుల మీదుగానిరుపేద రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపహార్ ఏరియా మేనేజర్ బి.ఎం.పాల్, కోఆర్డినేటర్ ఏసుదాసు, కమ్యూనిటీ ఫెసిలీటర్ లోపింటి అప్పారావు, స్కూల్ సిబ్బంది మోహన్, ఉగాది, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

**విశాలాంధ్ర-సోంపేట/కంచిలి :** కంచిలి మండలం జక్కర సమీపంలో జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని గురువారం బైక్ ఢీకొన్న సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న దిలీప్‌కుమార్ (40) అనే వ్యక్తికి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతడు బెంగుళూరు నుంచి రైడర్ బైక్‌పై ప్రయాణిస్తూ ఒడిశా చత్రపూర్ వెళ్లాల్సి ఉంది. ఈ ప్రయాణంలో జరిగిన ప్రమాదంతో దిలీప్‌కుమార్ మృతి చెందడంతో కంచిలి పోలీసులు మృతదేహాన్ని సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడా మైదానం ఏర్పాటుకు భూమిపూజ

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి :** ఈ మండలం మరువాడ పంచాయితీ చిన్న మరువాడ గ్రామ సాగర తీరంలో సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు గురువారం క్రీడా మైదానం నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలోని యువత సొంతంగా నిధులు సమకూర్చుకొని శ్రీ నూకాలమ్మ తల్లి మైదానం పేరుతో ఆటస్థలం ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయక నిర్ణయమని అన్నారు. తీర ప్రాంత యువతలో ప్రతి ఒక్కరిలో మంచి క్రీడా నైపుణ్యం ఉందన్నారు. నేటి యువత చదువుతోపాటు, క్రీడారంగంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం

**విశాలాంధ్ర - మందస:** మండలం చీపి గ్రామానికి చెందిన రాజాన గౌరీ (45) నెల రోజుల నుంచి కనిపించడం లేదని ఆమె భర్త రాజాన భీముడు విలేకరులకు తెలిపారు. నెలరోజులుగా బంధువుల ఇళ్లకు వెళ్లి వెతీకడం జరిగిందని, మందసలో మార్కెట్ చేసేందుకు వెళ్లిన ఆమె అప్పటి నుంచి కనిపించడం లేదని ఆయన తెలిపారు. తన భార్య అదృశ్యంపై మందస పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

## జి.జే.సి.లో 180 సీట్లు భర్తీ

**విశాలాంధ్ర-పొందూరు:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ఏడాదికి సంబంధించి ఇంతవరకు 180 సీట్లు భర్తీ అయినట్టు కళాశాల ప్రధానాచార్యులు ఇజ్జాడ మల్లేశ్వరరావు గురువారం తెలిపారు. ఆయా గ్రూపులలో ఇంకా మిగిలిఉన్న సీట్లలో ప్రవేశం కోసం కళాశాల పని దినాల్లో సంప్రదించ వచ్చునని పేర్కొన్నారు.కళాశాలలో పూర్తిగా బోధనా సిబ్బంది ఉన్నారన్నారు. పర్యావరణ వికాసం కోసం కళాశాల ఆవరణలో కొబ్బరి, వేప తదితర మొక్కలను పెద్ద ఎత్తున వేసేందుకు కార్యాచరణ ను రూపొందించా మన్నారు. కాగా కళాశాలలో జాతీయ సేవా పథకాన్ని (ఎన్.ఎస్.ఎస్) పునరుద్ధరించేందుకు గాను ఎచ్చెర్లలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వ విద్యాలయాధికారులను సంప్రదిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వివరించారు.

## నూతన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ బాధ్యతల స్వీకరణ

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అరసవల్లి పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య ఆయన తన ఛాంబర్‌లో విధులకు చేరినట్టు సంతకం చేసి విధులకు హాజరయ్యారు. నూతన కలెక్టర్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యంత్రాంగం ఘనస్వాగతం పలికింది. అరసవెల్లి పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతి రావులు పుష్పగుచ్చాలు అందజేసి తమతో తోడ్కొని కలెక్టర్ ను ఆయన చాంబర్ వద్దకు తీసుకెళ్లారు. అనంతరం కలెక్టరేట్ లోని పలు సెక్షన్ల హెచ్వోడీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు నూతన కలెక్టర్‌ను కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా 77వ జయంతి

**విశాలాంధ్ర - పొందూరు :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రామిక జన ప్రజ్ఞాన అడుగులో అడుగు వేసి రాజీ లేని సమస్యల పోరు సలిపిన అమరుడు వంగవీటి మోహన రంగా 77వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలం కృష్ణాపురం గ్రామంలో జిల్లా జనసేన పార్టీ కార్యనిర్వహక కమిటీ సభ్యులు గార బాబురావు ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. రంగా ఆశయాల సాధనలో అసువుల బాసిన అమరుడై పేదల జన హృదయంలో చిరస్మరణీయు దయ్యాడని జనసేన ప్రతినిధులు కొని యాడారు. అవినీతి, అక్రమ, దగుడ్బుజీల గుండెల్లో నిప్పు రవ్వగా, పేదల గుండెల్లో జన హృదయ నేతగా నిలిచారని జనసేన పెద్దలు గార లక్ష్మణరావు, చితిరి గోవింద, గార లక్ష్మీ నాయుదులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాపు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**విశాలాంధ్ర-పలాస :** దేశ వ్యాప్తంగా నీట్, నెట్ ను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో పిడిఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి.కాశీబుగ్గ ఉన్నత పాఠశాల, పలాస హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల తో పాటు పలు ప్రభుత్వ విద్యాసంస్థలను విద్యార్థి సంఘ నాయకులు బంద్ చేయించారు. అనంతరం పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎన్. దివ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్ ,నెట్ లను రద్దు చేయాలని నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, జాతీయ స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ )ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విశ్వవిద్యాలయాల్లో భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వ పాఠశాల విలీనాన్ని ఆపాలని జీవో నెంబర్ 84 85 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలాస జూనియర్ కళాశాల నుండి ఇందిరా గాంధీ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు గుణశేఖర్ రవి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**పొందూరు:** దేశవ్యాప్తంగా నీట్ నెట్ రద్దు చేయాలని లెఫ్ట్ విద్యార్థి సంఘాల పిలుపుమేరకు మండల కేంద్రం పొందూరులో విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల బంద్ విజయవంతమైంది. ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా, ప్రభుత్వ హైస్కూలు, ప్రభుత్వ విద్యాసంస్థలలో ఆయా సంఘాల నాయకులు మీ విద్యార్థులకు విపులంగా విడమర్చి బంధు చేయవలసిన ఆవశ్యకత గూర్చి తెలిపి బందుకు సహకరించాలని కోరుతూ సామరస్యంగా బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఏఐఎస్ఎఫ్నేతలు శివ, రాము, వెంకటరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిహెచ్ రాజు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి, పొందూరు మండల కమిటీ సభ్యులు శ్రావణితదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం అల్లూరి సీతారామరాజు

### శాసన సభ్యులు గొండు శంకర్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరెట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరికి జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి శాసన సభ్యులు గొండు శంకర్, జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒక మహెూజ్వల శక్తి, సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనం పొందిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని, భారతదేశానికి స్వాతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన యోధుడు కేవలం 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో చాలా పరిమిత వనరులతో బ్రిటిష్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, మన్యం వాసుల కష్టాలను కడతేర్చడానికి తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండగగా జరుకోవడం జరుగు తుందన్నారు. అందులో భాగంగా మనం ఈరోజు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాలలో అల్లూరి సీతారామరాజు యొక్క పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా మనమందరం గుర్తు చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఎం గణపతి రావు, శ్రీకాకుళం ఆర్.డి.ఓ సిహెచ్ రంగయ్య, కెఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ దొరబాబు, డిఎస్ఓ శాంతిశ్రీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, హెచ్.సెక్షన్ సుపరెంటెండెంట్ ఎం శ్రీకాంత్ వివిధ కార్యాలయాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం:** జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిఐపిఆర్ఓ) కే చెన్నకేశవరావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి శాఖ ఉద్యోగులంతా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జీవితం, పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వతంత్ర పోరాటంలో భాగంగా జాతీయ ఉద్యమ చరిత్రలో తెలుగువారి పౌరుషాగ్నిని, దేశభక్తి స్ఫూర్తిని అల్లూరి ప్రజ్వలింప చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కే బాలామాన్ సింగ్, డివిజనల్ పీఆర్వో ఎన్.రాజు, పిఆర్వో ఎస్వి సత్యప్రసాద్, ఏఈలు ఎం అప్పలనాయుడు, కె పుణ్యవతి, ఏవీఎస్ బి మురలీమోహన్, సీనియర్ అసిస్టెంట్ ఆర్ కేశ్వరమ్మ, ఫోటోగ్రాఫర్ కిల్లాడ రాజు, టెక్నీషియన్ ఉమామహేశ్వరరావు, టైపిస్టులు దాలమ్మ, రాధా రాణి సాహూ, సిబ్బంది బి శ్రీను, భూదేవి, శిమ్మమ్మ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు అదుపులో అలసత్వం

- నోటీసులతో సరిపెడుతున్న అధికారులు
- నిర్భయంగా పూర్తవుతున్న అక్రమ నిర్మాణాలు

**విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్:** ప్రతీ ఒక్కరికీ సొంత ఇంటి కల ఉంటుంది. ఆ ఇల్లు కట్టాలి అంటే ప్రభుత్వ అనుమతి తప్పని సరి. పంచాయతీ పరిధిలో అయితే పంచాయతీ అనుమతి. మున్సిపల్ పరిధిలో అయితే మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి ఉండాలి. అనుమతులు కావాలంటే కొన్ని నిబంధనలు ఉంటాయి. అది పొరం పోగు, ప్రభుత్వ స్థలం, ఆక్రమిత చెరువులు కాకూడదు. జిరాయతి భూమి అయితే నాలా కన్వర్షన్ కట్టి సంబధిత అధికారుల అనుమతి తీసుకోవాలి. కానీ శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధిలో మాత్రం చాలా వరకు అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా నే పక్కా భవనాలు కడుతున్నారు. ప్రతీ వార్డుకు ఒక ప్లానింగ్ సెక్రటరీ ఉన్నా కూడా తమ పరిధిలో అక్రమ కట్టడాలు వెలుస్తున్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నిజమే ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కట్టాలి అంటే కష్టమే కానీ కనీస నిబంధనలు అయినా పట్టించుకోవాలి. అవేవీ కూడా ఇక్కడ అమలు కావడం లేదు. పైసలు ఖర్చు చేసి పైరవీలు చేస్తే దర్జాగా కట్టుకోవచ్చు అనే వాదన వినపడుతుంది. ఇన్ని అక్రమ కట్టడాలు వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కు తెలియకుండా నే జరిగిపోతుందా అనే వాదన కూడా వినిపిస్తుంది. అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి అని పత్రికల్లో కానీ పిర్యాదు రూపం లో కానీ వస్తె నోటీసులు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. అక్రమ కట్టడాలు కడుతున్న మొదటి లోనే ఆ నిర్మాణం నీ అడ్డుకుంటే పక్కా భవనాలు నిర్మాణం జరగదు కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కానీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ పక్కా భవనాలు పూర్తి అయ్యే వరకు చూడడం, అభ్యంతరాలు వస్తె తప్ప వాటి మీద చర్యలు తీసుకోవడం తో అటు భవన నిర్మాణ దారులకు నష్టం తో పాటు ఇటు భవనాలు కూల్చే ఖర్చు కూడా ప్రభుత్వం పై భారం పడదా అంటూ సామాన్యులు అంటున్నారు. భవనాలు నిర్మాణం మొదటి లోనే చర్యలు తీసుకుంటే అందరకీ శ్రేయస్కరం కదా అంటూ స్థానికులు అంటున్నారు.

- సెక్షన్ 7 నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణాలు...

నగర కార్పొరేషన్ పరిధి సీపన్నాయుడు పేట దరి గతం లో ఉన్న చెరువు ను పూడ్చి పంట పొలాలు చేశారు. ఇప్పుడు ఆ ప్రాంతం లో పక్కా గృహాలు వెలుస్తున్నాయి. అది అక్రమం అని అధికారులు నోటీసులు ఇచ్చినా, ఆ విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ ఆ ఇంటి నిర్మాణదారుడు ఫ్లోర్ మీద ఫ్లోర్ వేస్తూ నిర్మిస్తున్నా అధికారులు నోటీస్ లు ఇస్తున్నారేతప్ప మరెలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. న్యాయవ్యవస్థ పరిధిలో ఉన్న కూడా అక్రమణదారులు ఈ విధంగా ప్రవర్తిస్తే, అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుందని స్థానికులు అంటున్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ ఘటనపై విచారణ జరపాలి

### ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్

**విశాలాంధ్ర-నరసన్నపేట :** విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతోందని, నీట్ పేపర్ లీకేజ్ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం పట్టణంలో విద్యార్థి సంఘాల నాయకులు, కొన్ని శ్రీనివాసరావు, నెయ్యిల సాంబశివరాజు, సంతోష్‌ల ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు స్థానిక డిగ్రీ కళాశాల నుండి శ్రీ పైడితల్లి అమ్మవారు ఆలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా పట్టణంలో ప్రభుత్వ, ప్రైవైట్ విద్యా సంస్థలు నిర్వహించిన బంద్ విజయవంతం అయ్యింది. అనంతరం ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేజి నుండి పిజీ వరకూ విద్యా సంస్థలు బంద్ నిర్వహించాయని, నీట్ పేపర్ లీక్ చేసిన ఘటనలో ప్రధాన సూత్రధారి అయిన కేంద్ర విద్యా శాఖ మంత్రి, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేయని పక్షంలో దేశంలో వున్న విద్యార్థి సంఘాలన్నీ ఉమ్మడిగా పోరాటాలు ఉధృతం చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, మోహన్, సాయి, రాము, రేణుశ్రీ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**విశాలాంధ్ర-కవిటి:** ఇటీవల నెలవంక గ్రామం దుర్గాసి శ్యామలమ్మ కు చెందిన 13 మేకలు అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లోల్ల రాజేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధార్యాన్ని అందజేశారు. అనంతరం నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు బియ్యం, పప్పు దినుసులు, కూరగాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ప్రభుత్వం నుండి రావలసిన సహాయానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు జనసైనికులు పాల్గొన్నారు.

## శరవేగంగా బోరుభద్ర ఉదయపురం వంశధార కాలువ పనులు

### మంత్రి అచ్చంనాయుడు ఆదేశాలతో కదిలిన అధికారులు

### రైతుల్లో వెలువరిస్తున్న ఆనందం

**విశాలాంధ్ర - సంతబొమ్మాళి...** సంతబొమ్మాళి మండలం బోరుభద్ర బంజీరు చెరువు నుంచి ఉదయపురం గ్రామాల మధ్య ఉన్న వంశధార కాలువ పనులు గత కొద్ది రోజుల నుంచి శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కింజరపు అచ్చంనాయుడు ఆదేశాలతో సంభందిత శాఖకు చెందిన అధికారులు కాలు వద్దనే ఉండి పనులు చేయిస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలు పూర్తిగా పనులు జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వజ్జ ప్రభాకర్ రావు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం లో క్యాబినెట్ మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే బోరుభద్ర గ్రామం తో పాటు, పలువురు రైతులు కాలువలు దుస్థితి, గత కొంత కాలంగా నీరు రాకపోవడంతో రైతులు నష్టపోయారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని ప్రభాకర్ రావు తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి అచ్చేనాయుడు వంశధార శాఖ ఉన్నతాధికారులకు వెంటనే కాలువ పనులు జరిపించాలని, ప్రతి చివరి భూములకు నీరు అందించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో, పనులు చక చక జరిగాయని ప్రభాకర్ రావు తెలిపారు. పనులు త్వరితగతిన కావడంతో రైతులు అభినందనలు వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి : 2
శుక్రవారం 5, జులై 2024

## బాల్య విద్యకు బాల్య వికాస్ ప్రోత్సాహం

**విశాలాంధ్ర-పొందూరు:** ఆటపాటల ద్వారా పిల్లల్లో విద్యా ప్రోత్సాహాన్ని పెంచే విధంగా స్కూల్ రేఢీ నెస్ బాల వికాస్ ప్రోగ్రాం ప్రోత్సాహం విద్యా ఉల్లాసానికి సోపానాలని బెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ కాళ్ళ శ్రావణి అన్నారు. మండలంలో స్కూల్ రెడీనేస్ ప్రోగ్రాంలో భాగంగా 15 పాఠశాలలకు ఆట వస్తువులు షటిల్ బ్యాట్స్, కోక్స్, రింగ్స్, స్కిప్పింగ్ రూబీస్, వంటి ఆట పరికరాలు శ్రావణి చేతులు మీదుగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. అదేవిధంగా మండలంలో ఉన్న 15 అంగన్వాడీ కేంద్రాలకు టి ఎల్ ఎం చేయడానికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమాలలో వలు అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-పలాస:** పలాస ఆర్డీవో కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలాస ఆర్డీవో భరత్ నాయక్, ఆర్డీవో కార్యాల యం ఎఓ జె సూర్యనారాయణ, పైల వెంకటేశ్వరరావు, కరుణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. పలాస తహశీల్దార్ కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ ఎస్ వి ఎస్ నాయుడు, డిటి లక్ష్మి నారాయణ, ఆర్ఐ నిరంజన్, రాజేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పలాస ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మెట్ట వైకుంఠ రావు, ఎఓ అనురాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వజ్రపుకొత్తూరు:** స్వాతంత్ర్య సంగ్రామంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పోరాటయోధుడిగా ప్రజలు హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారని తహసిల్దార్ ఎం సురేష్ అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం అల్లూరి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్ ఐ పవిత్ర, వీఆర్వో లు సిబ్బంది పాల్గొన్నారు.

**సంతబొమ్మాళి:** శాఖా గ్రంధాలయం సంత బొమ్మాలి, నౌపడ లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు ఆయా గ్రంధాలయాధికారులు కె కృష్ణారావు, బి రూపవతి లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ ఉమామహేశ్వర రావు, రాజారావు, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

**నందిగాం:** మన్యం విప్లవ వీరుడు స్వతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా జరుపుకున్నారు. టెక్కలి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ కణితి కిరణ్ అల్లూరి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో మహోద్యాల శక్తిగా వెలుగొందిని అల్లూరి గిరిజన తాడిత పీడిత ప్రజలను స్వతంత్ర సంగ్రామానికి సమాయత్వం చేసిన మహనీయుడని ఆయన అన్నారు. సమ సమాజ స్థాపనకు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శన ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పేడాడ త్రివేణి రావు, భాస్కర్, నాగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**ఆమదాలవలస:** ఆమదాల వలస ప్రభుత్వ కార్యాలయాల్లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్వాతం త్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మన్యం వీరుడు అల్లూరి అని పలువురు వక్తలు కొని యాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవరావు, గోవిందరావు, కిరణ్ కుమార్ పాలక సంఘం అధికారులు బి సృజన, హెచ్ వి సత్యనారాయణ, సాయి రాం, రామారావు సిబ్బంది పాల్గొ న్నారు.

**కవిటి:** సాయుధ పోరాట వీరుడు అల్లూరి సీతారామరాజుని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి చే అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రహి, కవిటి మేజర్ పంచాయతీ ఈవో వీరభద్ర స్వామి, సీనియర్ సహాయకులు శ్రీధర్, జూనియర్ సహాయకులు వినోద్, కార్యాలయ సిబ్బంది, అబ్దుల్,జీవన్, మనోజ్, ఉమా తదితరులు పాల్గొన్నారు. **పి వై జి పుట్టుగలో...** ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ ఆధ్వర్యంలో మండలంలోని పి వై జి పుట్టుగ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కవిటి మండల కేంద్రంలో గల కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద ప్రిన్సిపాల్ బిందు మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం మన్యం వీరుని బాల్యంతో పాటు అతను పోరాట పటిమ విద్యార్థులకు అడ్మినిస్ట్రేటర్ రాణి తెలియ జేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

**జగతిలో:** పూడి వెంకటరమణమ్మ విజ్ఞాన భారతి జగతి పాఠశాలలో,కె కొత్తూరు ఆర్ష విజ్ఞాన భారతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జగతి బీవీకే పాఠశాల కరస్పాండెంట్ పొందల జానకి రామయ్య, కె.కుత్తూరుఆర్ష విజ్ఞాన భారతి కరస్పాండెంట్ బల్లెడ కృష్ణారావు, జగతి, కే కొత్తూరు పాఠశాలల ప్రధానాచార్యులు డి.డిల్లేశ్వరరావు, అనిల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**జలుమూరు:** మండల కేంద్రం సారవకోటలో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసి పరిషత్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో గల అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి మండల అధ్యక్షులు చిన్నాల కూర్మి నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు నేటికీ దేశంలో ఆయనకు ఉన్నతమైన స్థానం లభించిందని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పరిస్థితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబయోగేశ్వరరావు పలువురు ఆదివాసి నేతలు ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్ బోయిన రవి ప్రజలు పాల్గొన్నారు.

**అవలింగిజె బి టి పాఠశాలలో...** సారవకోట మండలం అవలింగి గ్రామ జెబిటి పాఠశాలలో అల్లూరి జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర ఉద్యమంలో గిరిజన ప్రాంతాల్లో అనేక పోరాటాలు సాగించి మన దేశ చరిత్రలో నిలిచిన మహా వ్యక్తిని పిల్లలకు పాఠశాల వ్యవ స్థాపకుడు జోగు మహంతి మోహన్ గాంధీ వివరించారు.

### విప్లవ వీరుడు అల్లూరికి జోహార్లు

**సోంపేట :** విప్లవ వీరుడు భరతమాత ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజుకు సోంపేట రోటరీక్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావుతో పాటు మరికొంత మంది గురువారం జోహార్లు అర్పించారు. ఈ మండలం జింకిభద్రలో గల అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటంలో అత్యంత ధైర్య సాహసాలతో మన్యం ప్రజలను ఏకం చేసి బ్రిటిష్ ప్రభుత్వంతో వీరోచితంగా పోరాడి స్ఫూర్తినిచ్చిన అల్లూరి మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు అన్నదానం

**విశాలాంధ్ర-రణస్థలం:** అన్ని దానాల కన్న అన్న దానం గొప్పదని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. రణస్థలం మండల కేంద్రములో జనసేన నాయకుడు గొర్లె సూర్య గతములో 200 రోజులు నడిపిన డొక్కా మాణిక్యం అన్నదాన శిబిరం గురువారం ఆయన సందర్శించి పలువురికి అన్నం వడ్డించారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇది నడపడం సంతోషకరమని అన్నారు. ప్రతీ రోజు 120 నుండి 150 మందికి ఆహారాన్ని అందించడం గొప్ప విషయమని జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ విశ్వక్సేన్ అన్నారు. ఈ కార్యక్రంలో కూటమి సభ్యులు భానోజీ నాయుడు, అప్పల నాయుడు అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### అమరావతిలో అప్స బృందం ప్రభుత్వంకు వినతి

**విశాలాంధ్ర-పోలాకి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాల సమస్యలు పరిష్క రిం చాలని రాష్ట్ర అప్సా బృందం ప్రతినిధులు ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలో విద్యా శాఖ మంత్రి నర లోకేష్ బాబును. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు ను కలిసి విన్నవించుకున్నారు. విజయవాడలోవారి వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందిం చారు.ఈ సందర్భంగా రాష్ట్రం లోని ప్రైవేట్ పాఠశాలల పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.గతంలో మాదిరిగా స్కూల్ గుర్తింపు రెన్యువల్ కాలపరిమితి 10సం. లకు పొడిగించాలని, 12(1)సి ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ గత మూడు సం. ల బకాయి వెంటనే విడుదల చేయించాలనికోరారు.ప్రస్తుత 10వ తరగతి హిందీ, సోషల్ సిలబస్ ఎక్కువగా వున్న దృష్ట్యా తగ్గించాలని, పబ్లిక్ పరీక్షల బ్లూ ప్రింట్స్ త్వర లో విడుదల చేయాలని తదితర అంశాలపై ఆయనతో చర్చించారు.అనంతరం స్పందిస్తూ గతం లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వున్న విధంగా అన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఫైర్ ఎన్ఓసి విషయం పై హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి. అనిత మేడం గారితో మాట్లాడారు.ఆమె త్వరలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.ప్రభుత్వ పెద్దలను కలిసిన బృందంలో అప్స సంఘ నాయకులు వి. సుందరామ్,సుబ్రహ్మణ్యం రాజు,యమ్.జనార్దన్,పి. భాస్కర రావు,రామ్మోహన రావు,గణపతి రావు, శ్రీహరి, మురళీ, సత్యం, మాణిక్యాలరావు తదితరులున్నారు.

## జనవాసాల్లోకి చుక్కల దుప్పి

గాయపడిన చుక్కల దుప్పి

**విశాలాంధ్ర-మందస:** మందస సమీప అటవీ ప్రాంతంలో చుక్కల దుప్పిపై కుక్కలు దాడి చేయడంతో గాయపడిన చుక్కల దుప్పి మందస గ్రామం కంచుమాయమ్మ కాలనీలో ఒక ఇంటిలోకి ప్రవేశించింది. స్థానికులు అటవీ శాఖకు సమాచారం అందించడంతో అటవీశాఖాధికారులు, పశు వైద్య సిబ్బంది చేరుకొని గాయపడిన చుక్కలదుప్పికు వైద్యం అందించి అనంతరం బడంబో సమీపాన అటవీ ప్రాంతంలోకి విడిచి పెట్టారు.

## ఎమ్మెల్యే, రమణమూర్తికి సన్మానం చేసిన దివ్యాంగులు

**విశాలాంధ్ర- నరసన్నపేట:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి మండల దివ్యాంగులు సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సంధర్భంగా రాష్ట్ర దివ్యాంగుల కమిటీ, కార్యదర్శి, ఊర్న సాయి, జిల్లా దివ్యాంగుల కమిటీ, అధ్యక్షులు, గురుబిల్లి రమణమూర్తి మాట్లాడుతూ మా కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ప్రతీ దివ్యాంగుడుకు రూ.6,000 పింఛన్ అందిస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు, ఎన్నికల తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 1వ తేదీన పింఛన్ అందించారని తెలిపారు. అంతకుముందు దివంగతులైన ఎన్టీఆర్ విగ్రహానికి, కింజరాపు ఎర్రంనాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి, దివ్యాంగులు నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి, చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి, పవన్‌కళ్యాణ్‌కు, స్థానిక ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల దివ్యాంగుల సంఘ ప్రతినిధులు, టిడిపి నాయకులు, బతకల సంతోష్, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, భైరి భాస్కరరావు, కింజరాపు చిన్నవాడు, బోయిన సతీష్, జామి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**విశాలాంధ్ర -జలుమూరు:** రెండవసారి నరసన్నపేట శాసన సభ్యులుగా ఎన్నికైన బగ్గు రమణమూర్తి ప్రమాణ స్వీకారం అనంతరం స్వగ్రామం మత్రివలసలో గురువారం దుర్గమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా సందర్శించారు. చిన్నపాటి పండగలను నిర్వహించి టిడిపి అభిమానులను ఆహ్వానించారు. అందరూ సమిష్టిగా తనను గెలిపించి ఎమ్మెల్యే చేసినందుకు అమ్మవారి సాక్షిగా అభినందనలు తెలిపారు. ఆయన సతీమణి బగ్గు సుగుణమ్మ వేలాది అభిమానులు పాల్గొన్నారు.

## బీఆర్ యూ వీసీ, రిజిస్ట్రార్ రాజీనామా చేయాలి

### టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వీసీ ఛాంబర్ ముందు ఆందోళన

**విశాలాంధ్ర -ఎచ్చెర్ల:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్లు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వర్సిటీలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వర్సిటీ ప్రధాన గేటు నుంచి విద్యార్థి సమాఖ్య ప్రతినిధులు వీసీ, రిజిస్ట్రార్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వీసీ ఛాంబర్ వద్ద బైఠాయించారు. ఈ సం దర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మజ్జి రామ్మూర్తి, టీఎన్ఎస్ఎఫ్ విజయనగరం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బెవర భరత్, టీఎన్ఎస్ఎఫ్ శ్రీకాకుళం పార్లమెంటు అధ్యక్షుడు ప్రవర్ష మాట్లాడుతూ వీసీ, రిజిస్ట్రార్లపై వచ్చిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాలకమండలి అనుమతులు లేకుండా, ఎలాంటి ప్రకటన, రాత పరీక్ష, మౌఖిక పరీక్షలు, రిజర్వేషన్లు చూడకుండా 21 మందిని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు భర్తీచేశారని ఆరోపించారు.

వర్సిటీ నిధుల దుర్వినియోగం, ఇష్టాను సారంగా వర్సిటీలో నియామకాలు చేపట్టారన్నారు. గడచిన నాలుగేళ్లలో వర్సిటీలో జరిగిన నియామకాలు, నిధులు ఖర్చుపై విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు చేపట్టాలన్నారు. వీసీ, రిజిస్ట్రార్లు స్వచ్ఛందంగా పదవుల నుంచి వైదొలగేవరకు నిరసన కొనసాగిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా వర్సిటీ అధికారుల వైఖరిలో మార్పు రాకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి, మానవ వనరుల శాఖా మంత్రుల అపాయింట్మెంటును తాము ఇప్పించాలని వర్సిటీ అధికారులు కోరడం సరికాదన్నారు. అంతకుమ నుపు టీఎన్ఎఫ్ ప్రతినిధులు, వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజనిని కలిసి నాలుగేళ్లలో జరిగిన నియామకాలు, నిధుల వినియోగంపై ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు నితిన్, రూపకుమార్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

## పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్‌పై దాడి అవాస్తవం

**- బల్ల గిరిబాబుపై దాడి చేస్తుంటే అడ్డుకున్నా...!**

**- టీడీపీ పట్టణ కార్యదర్శి నవీన్ కుమార్**

**విశాలాంధ్ర-పలాస :** పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుపై దాడి జరిగిందంటూ వస్తున్న కథనాలలో వాస్తవం లేదని, ఆయనపై కొంతమంది దురుసుగా ప్రవర్తిస్తుంటే తాను అడ్డుకున్నానని టీడీపీ పట్టణ కార్యదర్శి సప్ప నవీన్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం మున్సిపాల్టీ పరిధి పురుషోత్తపురంలో యువకులు, మహిళలతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 1న ఎన్టీఆర్ భరోసా పేరిట ప్రభుత్వం పింఛన్ల పంపిణీ చేపట్టిందని, ఈ క్రమంలో 24వ వార్డులో 155 మందికి పింఛన్లు ఉండగా, మొదటి రోజు కేవలం 16 మందికి మాత్రమే సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయలేకపోయారని తెలిపారు. ఈ సమయంలో సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు వివరించారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు మరో రోజు గడువున్నప్పటికీ తమ ఇంటి వద్దకు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు చేరుకుని తనను, సచివాలయ సిబ్బందిని సభ్యసమాజం తలదించుకునే విధంగా దుర్భాషలాడుతూ విరుచుకుపడ్డారని ఆరోపించారు. ఇంతలో గత ప్రభుత్వ హయాంలో నిర్దాక్షిణ్యంగా నిబంధనలను తుంగలో తొక్కి పలువురి సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘటనలకు సంబంధించిన బాధితులంతా ఒక్కసారిగా అక్కడకు చేరుకున్నారని వివరించారు. వారు ఆగ్రహావేశాలతో రావడాన్ని గమనించిన తాను వారి దాడి నుంచి చైర్మన్‌ను, అతని సోదరుడు ఆనంద్ ను రక్షించేందుకు తాపత్రయపడ్డానే తప్ప ఆయనపై దాడి చేసిన సందర్భం లేదన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను మీడియాకు విడుదల చేశారు. ఆ వీడియోలోని కొన్ని సంఘటలను స్క్రీన్‌షాట్ చేసి, వైసీపీ నాయకులు గ్లోబల్ ప్రచారానికి దిగారని దుయ్యబట్టారు. గత మూడేళ్లుగా వార్డులోని ఎంతో మంది లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందకుండా అడ్డుకుని, మూడేళ్ల తర్వాత చైర్మన్ ఈ ప్రాంతంలోకి వచ్చి వైసీపీ కార్యకర్త తరపున మాట్లాడడాన్ని కొంతమంది తప్పుపట్టినట్లు చెప్పారు. అయితే ఆయన తిరునగరి కురత్తళ్వార్ స్వామీజీ పింఛను నిలుపుదల చేశామని తప్పుడు ప్రచారం చేపట్టి తమపై దాడికి తెగబడ్డారని ఆరోపించారు. అయితే ఆ లబ్ధిదారుని పింఛను తామేమీ నిలుపుదల చేయలేదని, కూటమి ప్రభుత్వం ఎవరి పింఛన్లను నిలుపుదల చేయదని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లబ్ధిదారుని వద్దకు వెళ్లి కూడా పింఛను అందించిన సచివాలయ సిబ్బంది స్వామీజీ పింఛను ఎందుకు నిలుపుదల చేస్తారో విజ్ఞతతో ఆలోచించాలన్నారు. ఇంకా ఒక రోజు సమయమున్నందున మిగిలిన 16 పింఛన్లను మరుసటి రోజు పంపిణీ చేస్తామంటే... తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లన్న చందంగా సర్వర్ పనిచేయకపోయినా పింఛను పంపిణీ చేయాలని హుకుం జారీ చేస్తే పని పూర్తవుతుందా అని ప్రశ్నించారు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 7 వేలు పింఛను పంపిణీ చేయడాన్ని తట్టుకోలేక కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. పురుషోత్తపురానికి చెందిన పలువురు మహిళలు మాట్లాడుతూ పురపాలక సంఘ ఎన్నికల్లో ఈ వార్డు నుంచి చైర్మన్ సతీమణి బల్ల ఉషారాణి పోటీ చేసి ఓడిపోయిన నేపథ్యంలో ఆయన కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. అన్యాయంగా ఎంతో మంది పింఛన్లు, చేయూతలు తీయించేశారని.. ఇదేమిటని గతంలో ప్రశ్నించినపుడు వ్యంగ్యంగా సమాధానాలివ్వడం రాష్ట్రమంతా వైరల్ అయిందని గుర్తుచేశారు. తాగునీటి కోసం అల్లాడిపోతున్న క్రమంలో చైర్మన్ అనుచరుడి ఒక్క ఇంటికే మున్సిపల్ వాటర్ ట్యాంకర్‌తో నీరు సరఫరా చేయడం మర్చిపోయారా అని ప్రశ్నించారు. రంధి రాజులమ్మ అనే మహిళ మాట్లాడుతూ తమ ఇంటికి పసుపు రంగు వేసుకున్నామనే సాకు చూపి సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆమె ఆరోపించారు. చైర్మన్ సోదరుడు ఆనంద్ జీఎస్టీ హెరాల్డర్ అయినప్పటికీ ఆయన భార్య పేరిట అమ్మఒడి ఇప్పించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక దుష్ట పన్నాగాలు పన్ని, టీడీపీ నాయకులతో గొడవలు పెట్టుకుని ప్రతిష్టను దిగజార్చేందుకు యత్నిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దడియాల నరసింహ, కొరికాన వైకుంఠరావు, బద్రి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ మృతి ఉద్దాన ప్రాంతానికి తీరని లోటు

**విశాలాంధ్ర-పలాస:** ఓంకార్ మాస్టర్ మృతి ఉద్దాన ప్రాంతానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం పలాస మండలం నీలావతి గ్రంధాలయం ఆవరణలో ఉద్దాన ప్రాంత విద్యా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో బత్తిన ఓంకార్ మాస్టర్ సంతాప సభ నిర్వహించారు. ఓంకార్ మాస్టర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఓంకార్ మాస్టర్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఉద్దాన ప్రాంత సమస్యలను తన సమస్యలుగా భావించి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తూ వారి సమస్యల పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఉద్దాన ప్రాంత విద్యా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు బొమ్మాళి శివ, ప్రధాన కార్యదర్శి గొరకల లోకేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు కుత్తుం ప్రకాశరావు, కాశీబుగ్గ ప్రముఖ వైద్యులు తెప్పల ఆనందరావు, లక్ష్మి ప్రసన్న, ఎపి జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ పోతనపల్లి గీతమ్మ, బోనెల గోపాల్, పుచ్చ దుర్యోధన, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, తాండ్ర ప్రకాష్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ప్రజా కవులు నిశితాసి వంకల రాజారావు, కుత్తుం వినోద్ కుమార్, పిడిఎఫ్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్ కుమార్, యు వి వి పూర్వ అధ్యక్షులు ఇసాకోటి జోగారావు, కుత్తుం సుధాకర్, బొడ్డు సుధాకర్, దుమ్ము శంకర్, శశిధర్ వర్మ, తెప్పల వాసు, పాలిన కృష్ణారావు, యుటిఎఫ్ అధ్యక్షుడు కంచరాన రమేష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల రామారావు, బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, బొడ్డు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

### నిరుద్యోగ పోరాట సమితి జనరల్ సెక్రటరి సూర్యం

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి:** దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో బాగంగా, ఐక్య విద్యార్థి సంఘాల, ఆధ్వర్యంలో సంపూర్ణంగా, అన్ని విద్యాసంస్థల బంద్ విజయవంతం జరిగిందని, నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తలసముద్రం సూర్యం అన్నారు. గురువారం జరిగిన బందుకు ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ మద్దతు తెలిపిందని, బందులో నిరుద్యోగులు, విద్యార్థులు, మేధావులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు. మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ డి ఏ ) జాతీయస్థాయిలో నిర్వహించిన పరీక్షలు విఫలమైందని, నీట్ పరీక్షల లీకేజ్ వెనుక, భారీ కుంభకోణం జరిగిందని, నీట్ పీజీ పరీక్షలు 12 గంటల ముందు వాయిదా వేయడం, యు జి సి నెట్ పరీక్ష రద్దు చేయడం, విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత విద్య అందని ద్రాక్ష పండు వలె ఉందని ఆయన అన్నారు, నీట్ పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని, అసెంబ్లీలో తీర్మానం చేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను, రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని అన్నారు. బంద్‌కు సహకరించిన టి సూర్యం, దేవరాజు, శివ, బందును విజయవంతం చేసిన ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్, కళాశాల యాజమాన్యానికి, మేధావులకి, నిరుద్యోగులకి, విద్యావంతులకి అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థిని దత్తత తీసుకున్న దుద్ది శ్రీనివాస్

**విశాలాంధ్ర-సోంపేట :** సోంపేట పట్టణం శ్రీశయనవీధికి చెందిన పిట్ట ఢిల్లేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో కుమారుడు పిట్ట ధీరజ్ చదువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధీరజ్‌ను సోంపేటకు చెందిన రోటరీ క్లబ్ అధ్యక్షుడు, చైతన్యదీపిక కార్యనిర్వాహక సభ్యుడు దుద్ది శ్రీనివాసరావు గురువారం దత్తత తీసుకున్నారు. ధీరజ్ చదువుకు లోటు లేకుండా తొలిరోజున 10వేల రూపాయల నగదు, పుస్తకాలను శ్రీనివాస్ అందజేశారు. ధీరజ్ ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్నాడు.

**మహిళకు కృత్రిమ కాలు ఏర్పాటు :** దుద్ది శ్రీనివాస్ గురువారం ఈ మండలం పలాసపురం గ్రామంలో బెందాళం జయమ్మ అనే వికలాంగురాలుకు శ్రీగురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ అప్పలస్వామి సహకారంతో కృత్రిమ కాలును అందజేశారు. కార్యక్రమాల పట్ల దుద్ది శ్రీనివాస్‌కు అనేక మంది అభినందించారు.

## చెత్త బుట్టలు పంపిణీ

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి:** సంతబొమ్మాళి మండలంలోని మరువాడ పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు ఆధ్వర్యంలో గ్రామస్తులకు చెత్తబుట్టలు పంపిణీచేశారు. దాసురాజు మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదేశాలతో పంచాయతీలో ప్రతి కుటుంబం చెత్త బుట్టలను వాడి గ్రామం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ పాటించి రోగాలు బారినుంచి కాపాడుకోవాలని అన్నారు.

## శ్రీకాకుళం కలెక్టర్‌గా మధుర జ్ఞాపకం

### బదిలీపై వెళ్తున్న సందర్భంలో కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్

**విశాలాంధ్ర-శ్రీకాకుళం:** శ్రీకాకుళం జిల్లాలో పనిచేయడం తన కెరీర్లో ఒక మధుర జ్ఞాపకం గా ఉంటుందని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ అన్నారు. తన కెరీర్లో ఒక్కసారి అయినా జిల్లా ఎన్నికల అధికారిగా పనిచేసి సమర్థవంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలనే కల ఇక్కడ నెరవేరడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ గా పని చేస్తూ బదిలీ పై వెళుతున్న మనజీర్ జిలానీ సమూన్ కి జిల్లా అధికారులు, రెవిన్యూ అసోసియేషన్ 80 అడుగుల రోడ్డులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో గురువారం సాయంత్రం ఘనంగా వీడ్కోలు పలికింది. జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టర్ సేవలను కొనియాడి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఎన్నికలు సజావుగా నిర్వహించామని, సమష్టి కృషి, టీమ్ వర్క్ ఈ విజయానికి కారణమని అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ జిల్లాలో జరిగిన సాధారణ ఎన్నికలు 2024 తనకి ఎప్పటికి గుర్తుంటాయన్నారు. ప్రజలకు సేవలు అందించడం ఒక అనుభూతి అని, జిల్లా స్థాయిలో చేపట్టిన పనులు గ్రామస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకోవడానికి సంపూర్ణ పర్యవేక్షణ అవసరమన్నారు. జిల్లాకు ఒక సీనియర్ మంత్రి ఒక మంచి శాఖకు ఉండడం భవిష్యత్తులో జిల్లాకు మరింత మంచి జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణలో మీరు చూపిన అంకితభావం సమర్థవంతమైన విధి నిర్వహణ వెనుక అందరి కుటుంబ సభ్యులు ఉన్నారని వారికి ఈ ఘనత దక్కుతుందన్నారు. అంకితభావం తో పని చేస్తే గుర్తింపు అదే వస్తుందని, గుర్తింపు కోసం పని చేయకూడదని తెలిపారు. ఈ ఐదు నెలల కాలంలో అనేక కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లభించిందని, ప్రజల, అధికారుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు

**- నిరాడంబరతకు మారుపేరు...** నిరాడంబరతకు మారుపేరు మన కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అని ఉన్నత స్థాయి అధికారులనుంచి క్షేత్రస్థాయి సిబ్బందితో సైతం ఎటువంటి బేషజాలు లేకుండా మాట్లాడేవారని జె.సి ఎం నవీన్ కొనియాడారు. 2024 ఫిబ్రవరి 2న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన అందరినీ కలుపుకొని ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు, సాధారణ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారని, సార్ దగ్గర చాలా ముఖ్యఅంశాలు తెలుసుకోవడం జరిగిందని తనకి రానున్న రోజుల్లో ఈ అనుభవం చాలా ఉపయోగ పడుతుందన్నారు. ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ గారి ఆలోచనా సరళి అనిర్వచనీయం అని ప్రశంసలతో ముంచెత్తారు.. జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు మాట్లాడుతూ పని పూర్తి స్థాయిలో నేర్చుకోవడానికి వీరి దగ్గర పనిచేయండం చాలా అవసరం అన్నారు. ఎన్నికల నిర్వహనే కాదు అన్ని కార్యక్రమాల్లో ముందుండి పూర్తి స్థాయిలో పని జరుగేలా చర్యలు చేయట్టడం వారి శైలి అని కొనియాడారు. ఎటువంటి పనినైనా సునాయాసంగా పూర్తి అయ్యేలా సూక్ష్మంగా పరిశీలిస్తారన్నారు. టెక్కలి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ నువ్వుతూ ఎంత పనైనా సమర్థవంతంగా నిర్వహించి, పనిలో అందరికీ సలహాలు సూచనలు అందజేయడమే కాకుండా ఎన్నికల నిర్వహణలో ప్రతీ క్షణం చేవడుతున్న పనులపై ఆరా తీస్తూ వెంటనే స్పందించి సూచనలు అందజేసే వారిని కొనియాడారు. సన్మాన మరియు వీడ్కోలు సభకు హాజరైన పలాస ఆర్డిఓ లు సి హెచ్ రంగయ్య, భరత్ కుమార్, మెప్మా పి.డి కిరణ్, ద్వామా పి.డి చిట్టి రాజు, డిఎంహెచ్వో డా.బి మీనాక్షి, డీఎస్ఓ శాంతిశ్రీ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనురాధ, ఎల్డిఎం హరి ప్రసాద్ తదితరులు కలెక్టర్ జిల్లాకు అందించిన సేవలు, వారి అనుభవాలను వివరించారు.

విశాలాంధ్ర
పేజీ : 3
శ్రీకాకుళం
శుక్రవారం 5, జులై 2024

## నేతల చిత్రపటాలకి పాలాభిషేకాలు

**విశాలాంధ్ర-టెక్కలి:** నేతల చిత్రపటాలకి పాలాభిషేకాలు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రులు అచ్చెన్నా యుడు రామ్మోహన్ నాయుడులు పెక్సీలకు పాలాభిషేకం చేశారు టెక్కలి లోనే టిడిపి కార్యాలయం ఆవరణంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గతంలో సకాలంలో పెన్షన్లు అందుకే ఇబ్బందులు పడ్డామని కూటమి ప్రభుత్వం 2 తేదీన పింఛన్లు జమ కావడం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రెండవ తేదీన పెంచిన అందు కోవడం చాలా ఆనందం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి జగదీశ్వరరావు, బసవల్ల అప్పలస్వామి, బల్లి ప్రసాద్, గొన్న ప్రసాదరావు, భీమారావు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తింపజేయాలి

**విశాలాంధ్ర-మందస** : తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తింపజేయాలని ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.భీమారావు ప్రకటనలో కోరారు. గురువారం ఎపిటిఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సమస్యలు సేకరణలో భాగంగా మండలంలో సొండిపూడి, మూలిపాడు, బి.ఎస్.పురం, పితాతొళి, సిద్దిగాం, పింపిడియా, హెూన్నాళి, బెల్లుపటియా, సిరిపురం, పొత్తంగి, కృష్ణాపురం, బుడారిసింగి పాఠశాలలను సందర్శించారు. అదే విధంగా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 117 జీ.వోను రద్దు చేస్తామన్న హామీని త్వరతగతిన నెరవేర్చాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సిని అమల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వి.వి.వరప్రసాద్, ఎస్.కిరణ్‌కుమార్, ఎన్.కరుణాకర్, ఎన్.ఢిల్లీశ్వరరావు, బి.మురళీ మోహన్, డి.వైకుంఠరావు, డి.మోహనరావు, ఎస్.ఉదయ్‌కిరణ్, సింహాచలపతి, ఎస్.నారాయణరావు, డి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## 12న 'శ్రీ బద్ది గారమ్మ అమ్మవారు' భూములు బహిరంగ వేలం

**విశాలాంధ్ర-నరసన్నపేట** : శ్రీకాకుళం జిల్లాలోని గార మండలం, ఆరంగి పేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ బద్ది గారమ్మ అమ్మవారు దేవస్థానంకు చెందిన వ్యవసాయ భూములు ఈనెల 12వ తేదీన టెండర్-బహిరంగ వేలం నరసన్నపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించబడునని ఆలయ సింగల్ ట్రస్ట్ అధికారి, టి.రవి తెలిపారు. అమ్మవారుకు చెందిన ఆలయ భూములు సర్వే నెంబర్-224/1లో ఎ.2.97సెం., సర్వే నెం-224/11లో ఎ.1.54సెం., సర్వే నెం-224/5.6లో ఎ.0.27 వెరసి, ఎ.4.78సెం.పల్లం భూమిని మూడు సంవత్సరాలు అనగా 2024-25 నుండి 2026-27వరకూ కౌలు హక్కు కొరకు దేవాదాయ శాఖ అధికారులు, గ్రామస్థులు సమక్షంలో నరసన్నపేట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించబడునని, ఈవేలం పాటను ఆసక్తి వున్నవారు సద్వినియోగం చేసుకోవాలని టి.రవి కోరారు.

## పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుంది

**విశాలాంధ్ర-హిరమండలం:** పదోన్నతి మరింత బాధ్యత ను పెంచుతుందని కొత్తూరు సి ఐ ఆర్ వేణుగోపాల్ రావు, హిరమండలం పోలీస్ స్టేషన్ ఎస్సై జి నారాయణ స్వామి లు అన్నారు. హిర మండలం పోలీస్ స్టేషన్ లో ఎ ఎస్సై గా విధులు నిర్వహిస్తూ శ్రీకాకుళం ఎస్సై గా పదోన్నతి పొంది బదిలీ పై వెళ్లిన మెట్ట సుధాకర్ కు ఘనంగా వీడ్కో లు కార్యక్రమంను పోలీస్ సిబ్బంది గురు వారం రాత్రి హిరమండలం లోని సత్యన్నారాయణ పంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జి నారాయణ స్వామి, సి ఐ వేణుగోపాల్ రావు లు మాట్లాడుతూ పోలీస్ శాఖ లో ఉద్యోగం నల్లేరు పై నడకేనని ఎంత జాగ్రత్త గా చేస్తున్నప్పటికీ ప్రజల మన్ననలు పొందలేమని నీతి నిజాయితీతో పోలీస్ ఉద్యోగం చేస్తూ అనాథలకు, అభాగ్యులకు అండగా ఉంటున్నామన్నారు. సుధాకర్ మాట్లాడుతూ అందరి సహకారం తో నా విధులు సక్రమంగా నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నానన్నారు. రాజకీయ నాయకులు పెద్దలు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగించేందుకు రండి

### మాజీ మంత్రి డా. సీదిరికి తెలుగు తమ్ముళ్లు సవాల్

**విశాలాంధ్ర-పలాస** : వైసీపీ పాలనలో పలాస కాశీ బుగ్గ మున్సిపాలిటీ 7వ వార్డు పరిధిలో పలు కబ్జాలు, అక్రమ నిర్మాణాలు జరిగాయని వాటిని తొలిగించేందుకు రావాలని మ్మాజీ మంత్రి డా. సిదిరి అప్పలరాజుకు తముళ్లు సవాల్ విసిరారు. గురువారం 7వ వార్డులో పలు ప్రాంతాలలో జరిగిన కబ్జాల ప్రాంతాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు బడ్డ నాగరాజు మాట్లాడుతూ 7వ వార్డులో సర్వే నెం 136-1, 50 ఎకరాల విస్తీర్ణంలోని ఉదయసాగరం చెరువు వైసిపి నాయకులు కబ్జాలు చేసి దానిలో వెంచరు, అక్రమ భవన నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. అదే విదంగా పాత జాతీయ రహదారి పక్కన అమర్ డైట్ కళాశాల వద్ద రహదారి ఆక్రమణకు గురైందని, పెసరపాడు గ్రామానికి వెళ్లే మార్గంలో మూడు అంతస్తుల అక్రమ భవన నిర్మాణం జరిగిందని, అదే విదంగా నర్సిపురం రైల్వే ట్రాకు కు అనుకొని ఉన్న 15 ఎకరాల బనియబంద చెరువు ఆక్రమణలకు గురయిందని ఈ అక్రమణలను గుర్తించి వాటిని ప్రభుత్వం స్వాదీన పరుచుకోవాలని కమిషనర్ కు వినతిపత్రం ద్వారా కోరామని అన్నారు. మాజీ మంత్రి ఎక్కడ ఆక్రమణలు జరిగాయో చూపిస్తే తామే జెసిబి పట్టుకు వచ్చి ఆక్రమణలు తొలిగిస్తామని ప్రకటించారని, మాజీ మంత్రి ఎప్పుడు వస్తారో చెబితే తాము అక్రమణల వద్ద అధికారులతో సిద్ధంగా ఉంటామని సవాల్ విసిరారు. ఈ ఆక్రమణలలో టిడిపి వారు ఉన్న తొలిగించడానికి తాము సిద్ధమేనన్నారు. మాజీ మంత్రి నాలుగు గోడలు మద్య కూర్చొని మాట్లాడం కాదని ప్రజలలోనికి వచ్చి అక్రమణలను కళ్లారా చూసి తొలిగించాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ పరిశీలనలో ఆయనతో పాటు ఆర్.మన్మధరావు. కె.చిన్నారావుతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ హక్కులను హరిస్తున్న ఉపాధి అధికారులు

### – కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే అనిల్

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచుల హక్కులను ఉపాధి అధికారులు కాల రా స్తున్నారు అని జొన్న వలస సర్పంచ్ గొంటి అనిల్ కుమార్ ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు హార్టికల్చర్ ద్వారా ఉచితంగా అందిస్తున్న మొక్క లు కావలసిన రైతుల పేర్లు నమోదు కొరకు గ్రామ సదస్సును గురువారం జొన్నవలస లో ఉపాధ్యాయ అధి కారులు నిర్వహించారు. కనీసం ప్రజా ప్రతినిధులకు సర్పంచు లకు తెలియజేయ కుండా గ్రామ సభ ఏర్పాటు చేయటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయ మై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి కోసం కార్యదర్శి సమావేశం నిర్వ హిస్తే ఉపాధి అధికారులు అక్కడికి వచ్చి మొక్కల పంపిణీ పై సదస్సు నిర్వహిస్తామని చెప్పటం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. గ్రామం లో ఉన్న ఉపాధి కూలీలకు స్థానికం గా పనులు కల్పించాలని కోరినప్ప టికీ గతంలో వేరే ప్రాంతంలోని చెరువులకు వారిని తరలించటం గ్రామం పట్ల అధికారులకు ఉన్న శతశుద్ధిని తెలియజేస్తుందని ఆవేదన చెందారు. ఏది ఏమైనా సర్పంచ్ హక్కులను కాలరాస్తున్న ఇటువంటి అధికారు లపై న్యాయపరంగా పోరాటం చేస్తా నని అనిల్ స్పష్టం చేశారు. జిల్లా కలె క్టర్కు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే పనుల వివరాలను కూడా వినతి పత్రం తో పాటు సర్పం చులకు తెలియకుండా గ్రామసభ నిర్వహణపై కూడా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయమై ఏపీవో లక్ష్మీ నరసమ్మ వివరణ కోరగా ఉపాధి టీం అటువై పుగా వెళుతున్న సమయంలో జొన్న వలస సచివాలయం వద్ద కార్యదర్శి సమావేశం నిర్వహిస్తున్న గమనించి అక్కడ ఉన్న రైతులకు మొక్కల పంపిణీ పై వివరించేందుకు వెళ్ళా మని, పలుమార్లు సర్పంచుకు స మాచారం అందించినప్పటికీ ఆయన స్పందించలేదని ఆమె తెలిపారు.

# ప్రజలనోట చర్చలకు నిలుస్తున్న ఐటీడీఏ ఇంజనీరింగ్ సిబ్బంది పనితీరు

**విశాలాంధ్ర-పార్వతీపురం:** పార్వతీపురం ఐటిడిఎ ఇంజనీరింగ్ సిబ్బంది పనితీరు ఏదో ఒకసందర్భంలో ప్రజలనోట చర్చలకు ఆధారంగా నిలుస్తూనే ఉంది.గతంలో పనిచేసిన అధికారులపై అవినీతి నిరోధకశాఖ దాడులుచేసి విధులనుంచి ఉద్వాసన పలికినా గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారుల తీరులో మార్పు రావడం లేదు.

ఏప్రభుత్వం పరిపాలనలోఉంటే ఆప్రభుత్వ మంత్రులను, ఎమ్మెల్యేలను గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రసన్నంచేసుకుని తర్వాత అభివృద్ధి పరుగులు పెట్టించే పనులు పూర్తిచేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు చిన్న, మద్యతరగతి గుత్తేదారులు, గిరిజన ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు.గతంలో ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో జరిగిన అభివృద్ధి పనుల్లో పలువురు అధికారులు గుత్తేదారులతో భాగస్వామ్యమయ్యి నాణ్యతకు తిలోదకాలుగా మారారు.అధికారిక అండదండలు ఉన్నాయని సమాచారం ఉంటేనే సంబంధించిన గుత్తేదారులు పూర్తి బిల్లు అందుకుని బ్రతికి బట్ట కడతారు.. .లేదంటే ఏళ్లు గడిచినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా బిళ్ళు సకాలంలో రికార్డింగ్ చేయకుండా బుట్ట దాఖలు చేస్తారనే విమర్శలు కోకొల్లలున్నాయి. దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డన్నట్లు మారిన ప్రభుత్వం బకాయి నిధులు విడుదల చేసేందుకు అవకాశం కల్పించిన వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యం వదలరు.అయ్యవార్లను ముందుగా ప్రసన్నం చేసుకున్నా కొందరు ఆశగా ఎదురు చూస్తూ నిరీక్షించి ఆగాల్సిందే....దయాదాక్షిణ్యాలకై వేచి చూడాల్సిందే... కొందరు ప్రసన్నం చేసుకునేందుకు అన్ని తానై పని పూర్తి చేసి పువ్వుల్లో పెట్టి బిల్లు అందిస్తారనే నానుడి ఉంది.ప్రజలకు అవసరమైన చోట కాకుండా అధికారులు సొంత ఆస్తులకు అవసరమైనచోట అభివృద్ధి పనులు చేసుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యవస్థలోను ప్రక్షాళనచేసేందుకు శ్రీకారం చుట్టడం... గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా మన్యం జిల్లా సాలూరు ఎమ్మెల్యే గుమ్మిడి సంధ్యా రాణికి అవకాశం ఇవ్వడంతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి శతశాతం జరుగుతుందని అంతా ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. అలా జరగాలంటే దీర్ఘకాలికంగా పాతుకుపోయిన అధికారులను గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ నుంచి సాగనంపాల్సిందేననీ పలువురు గిరిజన ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గత నాలుగేళ్లలో జరిగిన పనులపై విజిలెన్స్ విచారణ జరిపితే మరికొన్ని నిజాలు బయటపడతాయని గిరిజన సంఘాల నాయకులు తెలియజేస్తున్నారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం ఎన్ డి ఎ ప్రభుత్వంలో పారదర్శకత, పరిపాలనలో మార్పు, కార్యాలయానికి వచ్చినవారికి జవాబుదారీతనం ఉంటుందని ఆశిస్తున్న ఇంకా మార్పుకు శ్రీకారం చుట్టలేదని స్పష్టంగా కనిపిస్తుంది.పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలో పేరుకుపోయిన గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగంపై మంత్రి దృష్టి సారించాలని, అవినీతి ఆరోపణలు ఉన్నవారిని పంపించే చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

## స్టాఫ్ డయేరియాను అరికదాం : డా నల్లి రవికుమార్

**విశాలాంధ్ర-పోలాకి:** అందరం కలిసి పని చేద్దాం డయేరియాను నివారిద్దాం లక్ష్యంతో వైద్య సిబ్బంది కార్యక్రమం చేపట్టారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పలు చర్యలు చేపట్టారు. జూలై ఒకటో తారీకు నుంచి 15 వరకు కొనసాగే ఐడిసిఎఫ్-ఇంటెన్సిఫైడ్ డయేరియల్ కంట్రోల్ ఫార్టినైట్ కార్యక్రమంలో భాగంగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి డా. నల్లి రవికుమార్ ఆధ్వర్యంలో గంగివలసలోని కేజీబీవీ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. జూలై 1 నుండి ఆగస్ట్ వరకు 2 నెలల పాటు ' డయేరియా ను ఆపండి ""స్టాప్ డయేరియా" క్యాంపె యిన్ రాష్ట్రం అంతట ప్రారంభించబడడినదని అన్నారు. ఈ సందర్భంగా పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జులై 1వ తేదీ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు కలిగిన ప్రతి ఇంటికి రెండు ఓ ఆర్ ఏస్ ప్యాకెట్ లు పంపిణీ చేస్తున్నామని ప్రతి బిడ్డ,తల్లికి అతిసార నివారణ, ఓ.ఆర్.ఎస్. పై అవగాహన కలిగిస్తున్నామని తగు మోతాదులో జింక్ మాత్రలు అందజేస్తున్నామని అదేవిధంగా వసతి గృహంలో విద్యార్థినిలు ఓఆర్ఎస్ గురించి అవగాహన పెంపొందించుకోవడమే కాకుండా హ్యాండ్ వాష్ ఆవశ్యకత గురించి ఈరోజు సందర్శన చేపట్టడమైనదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఆర్ఎస్ గురించి ప్రత్యేకమైన అవగాహన కలిగించి హ్యాండ్ వాష్ గురించి అందులో ఉన్న వివిధ దశల గురించి రవికుమార్ క్షుణ్ణంగా వివరించారు. తదుపరి విద్యార్థులను ఓఆర్ఎస్ ఆకృతిలో కూర్చోబెట్టి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు మంగం శేఖర్ బాబు, బరాటం లక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ శారద, విజయలక్ష్మి, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## గబ్బుకంపుకొడుతున్నపారిశుధ్యాన్నిమెరుగుపరచండి

విశాలాంధ్ర-పొందూరు : పొందూరు మేజర్ పంచాయతీ పట్టణంలో గబ్బు కంపు కొడుతూ అస్తవ్యస్థంగా మారిన కాలువలు, చెత్త సేకరణపై దృష్టిసారించాలని పొందూరు పట్టణవాసులు కోరారు. పంచా యతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. రహదారు రోడ్లే డంపింగ్ యార్డులుగా చేస్తున్నారని వీటీ కారణంగా దిన జ్వరాలు, డయేరియా వంటి రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని ముక్తకంఠంతో ప్రజలు వెల్లడించారు.కాలువలలో పూడికలు పెరిగిపోయి మురికినీరు రోడ్లపైకి వస్తోందని వర్షం పడితే రోడ్లు కాలువలను తలపిస్తున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం వస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తారు.టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పైపులైనుల ద్వారా త్రాగునీటినీ పునరుద్ధరిం చడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఈవో రమేష్ పంచాయతీ కార్యవర్గం మండల టీడీపీ అధ్యక్షులు చీగిలిపల్లి రామ్మోహన్, పట్టణ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగనాయకులు (చినరంగ) మండల టిడిపి ఉపాధ్యక్షులు బాణాన శేషా గిరినాయుడు, దండా రవికుమార్, కాలేపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.